క్లుప్తంగా

ఉచిత వేసవి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): అన్నసం తర్పణ సమితి ట్రస్ట్ ఆధ్వర్యాన దుర్గాపురం విజయ్ నర్సింగ్ కళాశాలలో మే 2వ తేదీ నుంచి నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ తరగతులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు గుండు దిలీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు వెస్ట్రన్, ఫోక్ డాన్స్, డ్రాయింగ్, కేలియోగ్రఫీ, క్రాఫ్ట్ వర్క్, క్లే వర్క్, యోగ, భరతనాట్యం తదితర అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దుర్గాపురం విజయ్ నర్సింగ్ కళాశాలలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. మరింత సమాచారం కోసం 8247500651 ఫోన్ నంబర్‌లో సంప్రదించాల్సిందిగా కోరారు.

నేటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో శనివారం నుంచి జూన్ ఏడో తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో చిన్నారులకు పుస్తక పఠనం, కథ చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్(క్రాఫ్ట్), డ్రామా, స్పోకెన్ ఇంగ్లీష్, కవితలు, సులువుగా గణితం నేర్పించడం, సంగీతం, డాన్స్, భగవద్గీత శ్లోకాలు, చదరంగం, క్యారమ్స్, యోగా వంటి అంశాల్లో నిపుణులు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్ సీపీ నాయకుడు మృతి




అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ నాయకుడు ఆదిరాల విజయ్ కుమార్(55) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహీనాసుల్తానా, వైఎస్సార్ సీపీ నాయకులు విజయ్‌కుమార్ భౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విజయ్‌కుమార్ కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ రుహుల్లా తెలిపారు.

బ్యాడ్మింటన్‌లో విద్యార్థుల ప్రతిభ



పటమట(విజయవాడతూర్పు): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని పటమట ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య అన్నారు. ఎస్ఎస్ దండమూడి రాజగోపాలచారి స్టేడియంలో జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం పోటీల్లో గెలుపొందిన ఎనిమిదో తరగతి చదువుతున్న సయ్యద్ హజైఫా, సాయి సందీప్‌లను అభినందించారు. ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, కోచ్ గంగాధరరావు, పాఠశాల ఇన్‌చార్జి తుషార తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి తోటి విద్యార్థుల ఆర్థిక సాయం



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి ఆపరేషన్ నిమిత్తం తోటి విద్యార్థులు రూ. 50 వేలు ఆర్థిక సాయాన్ని అందించిన ఘటన చిట్టినగర్‌లో చోటు చేసుకుంది. చిట్టినగర్ శ్రీగౌతమ్ స్కూల్‌లో రోమియా సిద్దిక రెండో తరగతి చదువుతోంది. సిద్దికకు గత కొంత కాలంగా గాల్ బ్లాడర్‌లో రాళ్లు ఉండటంతో తీవ్రంగా ఇబ్బందులకు గురవుతోంది. ఆపరేషన్‌కు ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది. దీంతో సిద్దికతో చదువుతున్న చిన్నారులతో పాటు స్కూల్‌లోని విద్యార్థులందరూ తమకు తోచిన రీతిలో డబ్బులు పోగు చేసి డైరెక్టర్ నల్లాని సూర్యారావుకు అందజేశారు. శుక్రవారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు పోగు చేసిన మొత్తంలో మరి కొంత మొత్తాన్ని కలిపి రూ. 50వేలను సిద్దిక తల్లి జమీనాకు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తులసీ, శ్రీరామ్, మధులత, ఉమా, రేష్మ, సునీత, రమా, తల్లిదండ్రులు పాల్గొని సిద్దిక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు



పాయకాపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

పాయకాపురం(విజయవాడరూరల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 61వ డివిజన్ పాతపాయకాపురం, ప్రశాంతి నగర్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ప్రచారంలో స్థానిక మహిళలు ఆయనకు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వెలంపల్లి మాట్లాడుతూ సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక రాష్ట్రం అప్పుల పాలవుతుందని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికలు వచ్చే సరికి పెన్షన్ నెలకు నాలుగు వేలు ఇస్తానని, యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెబుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. చంద్రబాబును, ఆయన చెబుతున్న పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగనన్న పథకాల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. చంద్రబాబు నోరు తెరిస్తే అన్ని అబద్ధాలేనని, ఆయన నిజం మాట్లాడితే మునిశాపంతో తల వెయ్యి ముక్కలవుతుందని అన్నారు. పవన్‌కళ్యాణ్‌పై చంద్రబాబు అతని మనసులో మాట నిన్ననే బయటపెట్టాడన్నారు. పవన్‌కళ్యాణ్ నెత్తిన రూపాయిపెడితే పైసాకి కూడా అతన్ని కొనరని ఎంత హేళనగా మాట్లాడినా సిగ్గు, శరం లేకుండా ఇంకా చంద్రబాబు కాళ్లు పట్టుకొని పవన్‌కళ్యాణ్ తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. పురందేశ్వరి ఏకంగా పార్టీనే తాకట్టు పెట్టిందని విమర్శించారు. ఈ ముగ్గురు రేపు ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమన్నారు. చంద్రబాబు ఏనాడు పేదల గురించి ఆలోచించలేదని అన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారడానికి చంద్రబాబే కారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాసరావు, జిల్లా సెక్రటరీ మేడా రమేష్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ జాయింట్ సెక్రటరీ షేక్ నాగుల్ మీరా, ఉమ్మడి వెంకట్రావ్, డివిజన్ అధ్యక్షుడు బల్లం కిషోర్, కోఆర్డినేటర్ నాలం బాబు, పార్టీ నాయకులు ఆర్ఎస్ నాయుడు, అనిల్, కోటేశ్వరరావు, చీకటి నాగమణి, దుర్గాభవాని, దుర్గాప్రసాద్‌రెడ్డి, మాలకొండయ్య, నాగిరెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



28వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

ప్రతీ ఇంటా సంక్షేమ ఫలాలు..

మధురానగర్(విజయవాడసెంట్రల్): కులమత, రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఇంటా సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 28వ డివిజన్ శ్రీనగర్‌కాలనీలో శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌ఛార్జి కనపర్తి కొండలరావు, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే వెలంపల్లి మాట్లాడుతూ శ్రీనగర్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని అన్నారు. కోవిడ్ సమయంలో కూడా అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించామని పేర్కొన్నారు. అహర్నిశలు పేదల కోసం శ్రమించే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పీ జయకర్, వేదాంతం చైతన్య, బెజ్జం రవికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరిగింది

డీటీసీ పురేంద్ర



షోరూంను ప్రారంభిస్తున్న డీటీసీ పురేంద్ర

ఆటోనగర్(విజయవాడతూర్పు): గత రెండు సంవత్సరాలుగా ఆటో ఎలక్ట్రికల్ వాహనాల వాడకం రోజు రోజుకు పెరిగిపోతుందని డెప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(డీటీసీ) ఎం.పురేంద్ర అన్నారు. శుక్రవారం జవహర్ ఆటోనగర్ ఆర్టీసీ డిపో ఎదురు బజాజ్ త్రీ వీలర్స్ అధీకృత డీలర్ వరుణ్ బజాజ్ సరికొత్త షోరూం, వర్క్స్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురేంద్ర మాట్లాడుతూ గత కొన్ని నెలల నుంచి ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయని అన్నారు. పెట్రోల్ ధరలు పెరిగిపోవడం వల్ల ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు పెరిగిందన్నారు. వరుణ్ మాట్లాడుతూ ఆటోనగర్ కష్టమర్లకు చేరువలో ఆధునిక హంగులతో సరికొత్త బజాజ్ త్రీవీలర్ షోరూం, వర్క్‌షాప్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఐబీయూ రీజినల్ మేనేజర్ సేల్స్ ఆర్.కేశవ మూర్తి, కార్తికేయ, బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న గౌతంరెడ్డి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నగరంలోని ఏలూరు రోడ్డు రామమందిరం రోడ్డు నందు గల హెల్పింగ్ హ్యాండ్స్ కార్యాలయం వద్ద శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేసిన జేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులను అభినందించారు. రెండు నెలల పాటు మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో జేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ జేవీ రెడ్డి, బుజ్జి, వెంకటేశ్వరరావు, బాలాజీ, అదిల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న వాకర్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రామకృష్ణ

మధురానగర్(విజయవాడసెంట్రల్): ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో సేవ చేయాలని వాకర్స్ క్లబ్ జిల్లా గవర్నర్ చిన్నం రామకృష్ణ అన్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డులో శుక్రవారం బీఆర్‌టీఎస్ వాకర్స్ క్లబ్, డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యాన మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాకర్స్ క్లబ్ డెప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్‌తో కలిసి మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, హెల్పింగ్ టుగెదర్ క్లబ్ అధ్యక్షురాలు నాగమల్లీశ్వరి, షఫీ, హేమంతరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిచ్చుకల సంరక్షణపై యువత దృష్టిపెట్టాలి



దాలినాయుడును సత్కరించిన కళాశాల అధ్యాపకులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): పిచ్చుకల సంరక్షణపై యువత దృష్టి పెట్టాలని విశాఖపట్నానికి చెందిన హరిత వికాష్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాలుపర్తి దాలినాయుడు అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని సెమినార్ హాలులో పిచ్చుకల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. దాలినాయుడు మాట్లాడుతూ జీవ వైవిధ్యంలో పిచ్చుకల పాత్ర చాలా ప్రధానమైనదని చెప్పారు. పెరుగుతున్న నగరీకరణ, సెల్‌ఫోన్ టవర్ల నుంచి వెలువడే రేడియేషన్ ప్రభావం వల్ల వాటి సంతతి క్రమంగా అంతరించిపోతుందన్నారు. పిచ్చుకలను కాపాడుకోవాల్సిన అవసరం మనుషులకు చాలా ఉందన్నారు. పిచ్చుకల సంరక్షణ కోసం అవకాశం ఉన్న చోట వరి కంకులు ఉంచాలని సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో ఉన్న సరస్వతి మందిరం దగ్గర, ఉద్యానవంలో ఉన్న చెట్ల కొమ్మలకు వరి కంకులను విద్యార్థులు కట్టారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ ఎం.రమేష్ అధ్యాపకులు కలిసి దాలినాయుడును సత్కరించారు. సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థి సుంకర నాగభూషణం, సిద్ధార్థ కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా ఊంజల్ సేవ



గన్నవరం: మండలంలోని దావాజిగూడెంలో వేంచేసి ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ఊంజల్ సేవ కార్యక్రమం నిర్వహించారు. శ్రీసీతారాముల కల్యాణం జరిగి పదహారు రోజులు పూర్తయ్యిన సందర్భంగా ఆలయ అర్చకుడు ఎస్.రామాచార్యులు నేతృత్వంలో ఈ వేడుక జరిపారు. తొలుత స్వామివారికి విష్వక్సేన పూజ, పుణ్యావాహచనం, విశేష అర్చనలు నిర్వహించారు. భక్తులచే శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, ద్వాదశ ప్రదక్షిణలు జరిపారు. అనంతరం భక్తుల గీతాలాపన మధ్య శ్రీసీతారామచంద్ర స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసమారాధన చేశారు.

పార్టీకి గుడ్ బై చెప్పిన పీసీసీ కార్యదర్శి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సర్దార్ మరుపిళ్ల చిట్టి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం అధ్యక్షుడు పోతిన బేసికం తేశ్వరుడు తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని పార్టీ అధిష్టానికి పంపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయవాడలోని సర్దార్ మరుపిళ్ల చిట్టి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్దార్ మరుపిళ్ల చిట్టి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయాన్ని 1935లో నాటి స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే మరుపిళ్ల చిట్టి వంటి మహనీయులు ప్రారంభించారన్నారు. జిల్లాలో మొదటి కాంగ్రెస్ కార్యాలయమన్నారు. అప్పటి నుంచి పలు తరాలుగా కాంగ్రెస్ పార్టీని ఇక్కడ కాపాడుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. అయితే ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు, ముందుకు సాగుతున్న తీరు గందరగోళంగా ఉందన్నారు. కార్యకర్తలను, నాయకులను అడిగి ఏ నిర్ణయం చేయడం లేదన్నారు. ప్రధానంగా ప్రస్తుత పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన కుటుంబ గొడవలను పార్టీకి ముడిపెట్టి నాయకులను, కార్యకర్తలను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో 40 ఏళ్లుగా పార్టీలో చురుకైన పాత్ర పోషించిన తన లాంటి ఎందరో నాయకులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దాంతో పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. సమావేశంలో పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పైలా బాల శ్రీనివాసరావు, సీనియర్ నేత పణుకు రమేష్‌లు ఉన్నారు.

ఘనంగా సాయి గీతామందిర వార్షికోత్సవం

పెనమలూరు: కానూరులో శుక్రవారం సాయి గీతామందిరం 26వ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5.15 గంటలకు కాగడా హారతి, 6.10 గంటలకు 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం, ఉదయం 8.30 గంటలకు పల్లకీపూజ, అనంతరం మల్లెలార్చన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి బాబాకు ఇచ్చారు. తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వరరావు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు షిర్డీసాయి బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నున్న చెక్‌పోస్టులో ముమ్మరంగా తనిఖీలు



నున్న(విజయవాడ రూరల్): ఎన్నికల నేపథ్యంలో నున్న గ్రామంలోని పవర్ గ్రిడ్ వద్ద చెక్‌పోస్టులో తనిఖీలను అధికారులు ముమ్మరం చేశారు. విజయవాడ వైపు నుంచి నూజివీడు, అలాగే సత్తుపల్లి, విసన్నపేట, ఏలూరు ప్రాంతాల నుంచి విజయవాడ వైపు రాకపోకలు సాగిస్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు అన్ని వాహనాలను తనిఖీ చేస్తున్నారు. బస్సుల్లో ప్రయాణికుల బ్యాగులను పరిశీలిస్తున్నారు. మూడు రోజుల క్రితం తెలంగాణకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి రూ. 4.50 లక్షలను ఆర్టీసీ బస్సులో పట్టుకున్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రతి ఆర్టీసీ బస్సును తనిఖీ చేస్తున్నారు. 24/7 పోలీసులు, ప్రత్యేక అధికారుల బృందం వాహనాలను తనిఖీ చేస్తున్నట్టు నున్న పోలీసు స్టేషన్ సీఐ ఎస్.దుర్గాప్రసాద్ తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి బాసటగా నిలవాలి



రామకృష్ణాపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ జానారెడ్డి



59వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ షాహీనాసుల్తానా



30వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న చక్రవర్తి, కాజా రఘునాథం

మధురానగర్(విజయవాడసెంట్రల్): సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమానికి బాసటగా నిలవాలని 30వ డివిజన్ కార్పొరేటర్ బీ జానారెడ్డి అన్నారు. స్థానిక రామకృష్ణాపురంలో శుక్రవారం ఆయన వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులతో కలిసి విస్తృతంగా పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉండే ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని నానిలకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మామయ్యల గెలుపు కోసం అల్లుళ్ల ప్రచారం..

మామయ్యల గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం సాయంత్రం వెలంపల్లి అల్లుడు మంచుకొండ చక్రవర్తి, కేశినేని నాని అల్లుడు కాజా రఘునాథం 30వ డివిజన్ గద్దె వెంకట్రామయ్యనగర్‌లో కార్పొరేటర్ బీ జానారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పేదలు అభివృద్ధి చెందాలన్నా, వారికి కార్పొరేట్ విద్య, వైద్యం అందాలన్నా జగనన్న ప్రభుత్వమే రావాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు శివ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు..

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నిరుపేద ప్రజల జీవితాలు ఎంతో మెరుగుపడ్డాయని, పేదలకు మరింత మేలు జరగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ గెలుపుతోనే అది సాధ్యపడుతుందని 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహీనాసుల్తానా అన్నారు. వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, వెలంపల్లి శ్రీనివాసరావులను గెలిపించాలని కోరుతూ సింగ్ నగర్ 59వ డివిజన్‌లోని రామానగర్ జీ ప్లస్ త్రీ అపార్ట్‌మెంట్‌ల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, ఎంజీఆర్, సాంబశివరావు, ప్రకాష్, పూర్ణ, జిలాని, లావణ్య, రాధా తదితరులు పాల్గొన్నారు.

రమాశంకర్ సామాజిక సేవలు వెలకట్టలేనివి



కార్యక్రమంలో పాల్గొన్న సింధూ, డేవిడ్‌రాజు, జోషి తదితరులు

విజయవాడకల్చరల్: సినీ దర్శకుడు, నిర్మాత, ఓమ్మి రమాశంకర్ సామాజిక సేవలు వెలకట్టలేనివని సీనియర్ పోలీస్ అధికారి కే డేవిడ్‌రాజు అన్నారు. సింధూ కల్చరల్ అండ్ ఈవెంట్స్, మురగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శుక్రవారం రమాశంకర్ జయంతి, సినీ సంగీత విభావరి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు మాట్లాడుతూ రమాశంకర్ తన ట్రస్ట్ ద్వారా ఎందరో వికలాంగులకు ట్రై సైకిల్స్ అందించినట్లు తెలిపారు. సింధూ ఈవెంట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకురాలు సింధూ మాట్లాడుతూ రమాశంకర్ ఎందరో నూతన గాయనీ గాయకులకు అవకాశం కల్పించారని చెప్పారు. పేద కళాకారులకు సహాయం చేసేవారని అన్నారు. సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు మానేపల్లి జోషి, బీవీ వీరభద్రరావు, మాంతి రమణ, శ్యాం ప్రసాద్, రూపాశ్రీ తదితరులు పాల్గొన్నారు. గాయనీ గాయకులు పలు చిత్రాల్లోని పాటలను ఆలపించారు. రమాశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మేధో సంపత్తి హక్కులపై అవగాహన పెంచుకోవాలి



వేణుని సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు మేధో సంపత్తి హక్కులపై అవగాహన పెంచుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రామోషన్ ఆఫీసర్ వేణు కేసం అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఈడీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఐపీఆర్ డేను పురస్కరించుకొని మేధో సంపత్తి హక్కులపై అవగాహన సదస్సును ఆ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు కేసం మాట్లాడుతూ మేధో సంపత్తి హక్కుల ద్వారా దేశానికి అద్భుతమైన ఆదాయం లభిస్తుందన్నారు. మేధో సంపత్తి హక్కులపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది మంచి ఆదాయాన్ని కోల్పోతున్నారన్నారు. వీటిపై విద్యార్థులు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవడం ద్వారా విస్తృతమైన ఉపాధి అవకాశాలను పొందవచ్చని వివరించారు. అనంతరం వేణుని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఏ రమాదేవి, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ వి.విజయ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైడేను ప్రతి ఒక్కరూ పాటించాలి



నీటి తొట్టెల్లో పెరుగుతున్న లార్వాను చూపుతున్న మలేరియా అధికారులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రతి శుక్రవారం డ్రైడేగా ప్రతి ఒక్కరూ పాటించడంతో పాటు ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి తొట్టెలను శుభ్రం చేసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బారావు పేర్కొన్నారు. 56వ డివిజన్ పరిధిలోని 35 గజాలు, పాత రాజరాజేశ్వరిపేట పరిసరాల్లో శుక్రవారం డ్రైడేను నిర్వహించారు. మలేరియా ఇన్‌స్పెక్టర్ ఎస్.రాంబాబు పర్యవేక్షణలో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు నీటిని నిల్వ చేసే తొట్టెలు, ప్లాస్టిక్ డబ్బాలను పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా వృద్ధి చెందడంతో లార్వా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. వారంలో ఒక రోజు నీటిని నిల్వ చేసే డబ్బాలు, తొట్టెలను కడిగి శుభ్రం చేసుకోవడంతో పాటు ఎండలో ఒక రోజు పూర్తిగా తడి ఆరేలా ఉంచాలన్నారు. కల్వర్టు కింద దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్, శానిటరీ సెక్రటరీలు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

నున్నలో ఫ్లాగ్‌మార్చ్

నున్న(విజయవాడరూరల్): ప్రజలు తమ ఓటును నిర్భయంగా వేయాలని ప్రజలకు పోలీసులు భరోసా నిస్తూ శుక్రవారం నున్న గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి రామకృష్ణ ఆదేశాల మేరకు నున్న గ్రామంలో లైబ్రరీ సెంటర్, పడమర బజారు, గౌడబజారు, కుమ్మరిబజారు, కోటకట్ట సెంటర్, వికాస్ కాలేజీ రోడ్డు, బోడపాడు పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ చేపట్టారు. నున్న పోలీసు స్టేషన్ సీఐ ఎస్.దుర్గాప్రసాద్ పోలీస్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.